# సిహెచ్ఎస్ -1 లో యోగా దినోత్సవం




**విద్యార్థులతో యోగాసనాలు చేయించిన పీడీ అంబటి నూకరాజు**

**కొయ్యూరు, పెన్ పవర్ జూన్ 21:** కొయ్యూరు గిరిజన సంక్షేమ పాఠశాల బాయ్స్ వన్ లో అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం యోగా డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులతో వివిధ యోగాసనాలు ఫిజికల్ డైరెక్టర్ అంబటి నూకరాజు చేయించి వాటి ప్రాముఖ్యత గురించి వివరించారు. ప్రతిరోజు యోగా చేయడం ద్వారా శారీరక మానసిక ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు ఏకాగ్రత జ్ఞాపకశక్తి పెరుగుతాయని విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులు యోగాసనాలు ప్రదర్శించి అందర్నీ ఆకట్టుకున్నారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం। మన్యం। విజయనగరం। విశాఖపట్నం । అనకాపల్లి। అల్లూరి జిల్లా

## విద్యుత్ శాఖ నిర్లక్ష్యం నిండు ప్రాణం బలి

- మధురవాడ సాయిరాం కాలనీలో విషాద ఘటన
- కరెంట్ తీగలు తగిలి ఆరేళ్ల బాలుడు కురిటి అఖిల్ దుర్మరణం



**విశాఖ తూర్పు,పెన్ పవర్,జూన్ 21:** ఇంటి ముందు క్రికెట్ ఆడుతున్న కురీటి అఖిల్బికింద పడిన బంతిని తీసుకునేందుకువెళ్లి ప్రమాదవశాత్తూ కరెంట్ తీగలు తగలడంతో మృతి చెందాడని కాగా మృతుడు కురిటి అఖిల్ స్వస్థలం విజయనగరం జిల్లా బి. సంతకవిటి మండలం ఉప్పున్నదావలస గ్రామం దాదాపు 10 సంవత్సరాలుగా కుటుంబం మధురవాడలో తండ్రి కురిటి నారాయణరావు అపార్ట్మెంట్లో వాచ్మన్గా పనిచేస్తుండగా, తల్లి చిన్నమ్మడు కుటుంబాన్ని పోషిస్తున్నారు బాలునికి ఒక అక్క కూడా ఉంది.
బాలుడి మృతితో కుటుంబ సభ్యుల సాయిరాం, కాలనీలో విషాద ఛాయలు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్కు తరలించిన పీఎం పాలెం పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు.




## మండల వ్యాప్తంగా ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



విద్యార్థులతో ప్రత్యేక యోగాసనాలు నిర్వహణ

**గూడెంకొత్తవీధి,పెన్ పవర్, జూన్ 21:** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెంకొత్తవీధి మండలంలోని వివిధ పాఠశాలల్లో శనివారం యోగా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు యోగా యొక్క ప్రాముఖ్యతను వివరించడంతో పాటు ప్రత్యేక యోగాసనాలను చేయించారు.మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ), సీలేరు జడ్పీహెచ్ పాఠశాల, జీకేవీధిలోని గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలతో పాటు మండల పరిధిలోని పలు ప్రభుత్వ, ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులు ఉత్సాహంగా యోగాసనాలు ప్రదర్శించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ, ప్రతిరోజూ యోగా చేయడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతాయని విద్యార్థులకు అవగాహన కల్పించారు. యోగా ఆరోగ్యవంతమైన జీవన విధానానికి ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు.మండల విద్యాశాఖ అధికారులు యు.ఏ. నర్సింగరావు, రామన్నలు పలు పాఠశాలల్లో నిర్వహించిన యోగా కార్యక్రమాలను పర్యవేక్షించి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమాల్లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## బీచ్ షాక్స్ పేరిట అభివృద్ధి వట్టిమాట -జీవో నెంబర్ 361 ని రద్దు చేయాలి




- ఎఐవైఎఫ్ ఏఐఎస్ఎఫ్
- ఎన్ఎఫ్ఐడబ్ల్యు డిమాండ్

**విశాఖ తూర్పు,పెన్ పవర్,జూన్21:** విశాఖ బీచ్ లలో మద్యం అమ్మకాలకు ఇచ్చిన జీవో-361 రద్దు చేయాలనీ ఏఐవైఎఫ్ ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో విశాఖ ఆర్ కే బీచ్ ఎన్టీఆర్ విగ్రహం వద్ద నుండి ఆక్వా స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఇరువైపులా విన్నూత్న రీతిలో అనగా మద్యం ఖాళీ సీసాలను మెడలో వేసుకుని నిరసన ప్రదర్శనలు చేస్తూ ప్రభుత్వ తీరుపై విశాఖని సర్వనాశనం చేయొద్దని, గోవా తరహా సంస్కృతి సంప్రదాయాలను ఇక్కడ తీసురావద్దని నినదిస్తూ బీచ్ లో ఉండే ప్రజలకు ప్రభుత్వ వైఫల్యాలను తెలియపరిచారు...
ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు వై.రాంబాబు మరియు ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి ఎం.ఏ బేగం మరియు ఏ.ఐ.ఎస్.ఎఫ్ జిల్లా కార్యదర్శి యు.నాగరాజు లు మాట్లాడుతూ సువిశాలమైన, సుందరమైన విశాఖ బీచ్ ను కుటుంబ సభ్యులతో కలిసి ఆస్వాదించే సాగరతీరం ప్రాంతాన్ని పర్యాటక అభివృద్ధి పేరిట మద్యం దుకాణాలు కేంద్రంగా మార్చేందుకు ఇటీవల తీసుకొచ్చిన జీవో నెం -361 ను రాష్ట్ర ప్రభుత్వం మద్యం దుకాణాల ఏర్పాటుకు చేస్తున్న ప్రయత్నాలను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు..
విశాఖ ఎంపీ శ్రీ భరత్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకపోగా, గెలిపించిన విశాఖ ప్రజానీకానికి తీవ్ర అన్యాయం,నష్టం, ప్రశాంతమైన విశాఖను సర్వ నాశనం చేయటానికి ఆయన కంకణం కట్టుకున్నారని విమర్శించారు..
విశాఖలో ఉన్న అనేక సమస్యలు విలయతాండవం చేస్తున్న ఏమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు...
కూటమి ప్రభుత్వం ప్రజలపై ఏ మాత్రం అంకితభావం, గౌరవం ఉన్న తక్షణమే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.. లేని యెడల ప్రభుత్వ మెడలు వంచే వరకు ప్రజలను ఐక్యం చేసి రోజు వివిధ రూపాల్లో ఉద్యమాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు...ఈ కార్యక్రమంలో యువజన,విద్యార్థి, మహిళా సంఘాల నాయకులు, విద్యార్థులు,మహిళలు పాల్గొన్నారు...

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసీఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## ఆర్.వి నగర్ సచివాలయానికి పునరుద్ధరించిన ఇంటర్నెట్ సేవలు



**గూడెంకొత్తవీధి,పెన్ పవర్,జూన్ 21:** మండలంలోని ఆర్.వి నగర్ స్వర్ణ గ్రామ సచివాలయానికి గత కొన్ని రోజులుగా అంతర్జాల సేవలు నిలిచిపోవడంతో పంచాయతీ పరిధిలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో "ఆర్.వి నగర్ సచివాలయానికి నెట్ కష్టాలు.. ప్రజలకు తీవ్ర ఇబ్బందులు" అనే శీర్షికతో పెన్ పవర్ పత్రికలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. మండల అధికారులు, పంచాయతీ ప్రత్యేక అధికారి డి. గిరిబాబు, స్థానిక పంచాయతీ కార్యదర్శి పంద్ర పాల్ చొరవతో సచివాలయంలో నిలిచిపోయిన ఇంటర్నెట్ సేవలను పునరుద్ధరించారు. దీంతో ప్రజలకు అందిస్తున్న సేవలు తిరిగి యథావిధిగా ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి పంద్ర పాల్ మాట్లాడుతూ, సచివాలయం ద్వారా అందించే వివిధ ప్రభుత్వ సేవలను ప్రజలు యథావిధిగా పొందవచ్చని తెలిపారు. సమస్య పరిష్కారానికి వెంటనే స్పందించిన అధికారులకు స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.అలాగే ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి పరిష్కారానికి దోహదపడుతున్న పత్రిక విలేకరులకు స్థానికులు అభినందనలు తెలిపారు.

పెన్ పవర్ EXCLUSIVE ఎఫెక్ట్


పెన్ పవర్
ఆర్వి నగర్ సచివాలయానికి నెట్ కష్టాలు.. ప్రజలకు తీవ్ర ఇబ్బందులు

# 37 లక్షల రూపాయలు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన పల్లా




**గాజువాక : పెన్ పవర్, జూన్21** పారిశ్రామిక ప్రాంతం గాజువాక నియోజవర్గంలో తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటు గాజువాక శాసనసభ్యుడు ,ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న సుమారు 24 మంది లబ్ధిదారులకు గాజువాక పార్టీ కార్యాలయంలో 36 లక్షలు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వం అసమర్థత విధానాల వలన ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అభివృద్ధి మరియు సంక్షేమానికి అధిక ప్రాధాన్యతలిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గాజువాక నియోజవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్,72వ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అక్కిని లక్ష్మణరావు, 66వ వార్డు అధ్యక్షుడు గోమడ వాసు, 74వ అధ్యక్షుడు వియ్యపు కొండబాబు,73వ వార్డ్ క్లస్టర్ ఇంచార్జ్ నాయుడు, గాజువాక మైనార్టీ సెల్ అధ్యక్షుడు రహిమాన్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## చింతపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బి. సింహాచలం.



**చింతపల్లి పెన్ పవర్ జూన్ 21.** చింతపల్లి పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బి. సింహాచలం ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఈయన శ్రీకాకుళం జిల్లాలో విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ లో పనిచేస్తూ అక్కడనుండి విశాఖపట్నం రేంజ్ కు వచ్చారు. విశాఖపట్నం రేంజ్ నుండి చింతపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బదిలీపై వచ్చారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఎం. వినోద్ బాబును అనకాపల్లి జిల్లా పాయకరావుపేట బదిలీపై వెళ్లారు.

## మండలంలో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం.





**చింతపల్లి పెన్ పవర్ జూన్ 21.** అంతర్జాతీయ యోగా దినోత్సవం మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణాపురం ఎకో టూరిజం లో ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ వై వి నరసింహారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. అలాగే స్థానిక యూపీ పాఠశాల లో ఉపాధ్యాయులు విద్యార్థులు మరియు తల్లిదండ్రులు యోగా గురు భారతి ఆధ్వర్యంలో యోగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ ఏడాది అంతర్జాతీయ యోగా దినోత్సవం యోగ ఫర్ హెల్త్ ఏజింగ్ అనే అంశంతో నిర్వహించబడింది. ఇందులో భాగంగా తాడాసనం, వృక్షాసనం, భుజంగాసనం, వజ్రాసనం, ప్రాణాయామం వంటి వివిధ యోగ ఆసనాలను అభ్యసించారు. యోగా వల్ల శారీరక ఆరోగ్యం, మానసిక ప్రశాంతత, ఏకాగ్రత మరియు క్రమశిక్షణ పెరుగుతాయని పలువురు వివరించారు. యోగ భారతదేశ ప్రపంచానికి అందించిన అమూల్యమైన సంపద అని ప్రతి ఒక్కరు రోజువారి జీవితంలో యోగాను భాగం చేసుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవనశైలి ని అలవర్చుకోవచ్చని సూచించారు. ఈ సందర్భంగా యోగా ప్రాముఖ్యతను తెలియజేస్తూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ డివిజనల్ అధికారి వైవి నరసింహారావు, రేంజ్ అధికారులు ఎస్ వెంకటరావు, జే.ప్రశాంతి కుమారి , ట్రైనింగ్ రేంజ్ అధికారి మురళీకృష్ణ, అటవీ సిబ్బంది, మరియు యూపీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి వెంకటేష్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# పలు పాఠశాలల్లో విద్యా ప్రమాణాలపై సందేహాలు.. సప్లిమెంటరీ ఫలితాలపై చర్చ

- పబ్లిక్‌లో ఫెయిల్... సప్లిమెంటరీలో భారీ పాస్!

**గూడెంకొత్తవీధి, పెన్ పవర్, జూన్ 21:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెంకొత్తవీధి మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలపై చర్చ కొనసాగుతోంది. వార్షిక పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో తక్కువ ఉత్తీర్ణత నమోదు చేసిన కొన్ని పాఠశాలల్లో, అదే విద్యార్థులు సప్లిమెంటరీ పరీక్షల్లో భారీ సంఖ్యలో ఉత్తీర్ణత సాధించడం పలు సందేహాలకు తావిస్తోంది.పబ్లిక్ పరీక్షల్లో విఫలమైన విద్యార్థుల్లో అధిక శాతం మంది కొద్ది రోజుల వ్యవధిలో నిర్వహించిన సప్లిమెంటరీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించడం వెనుక కారణాలపై విద్యావర్గాలు, తల్లిదండ్రులు, ప్రజా సంఘాలు చర్చించుకుంటున్నాయి.విద్యార్థుల సామర్థ్యం అదనపు శిక్షణతో మెరుగుపడిందా? లేక పరీక్షల నిర్వహణలో ఏవైనా లోపాలు చోటుచేసుకున్నాయా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కొందరు విద్యావేత్తలు ప్రత్యేక కోచింగ్, అదనపు తరగతులు, ఉపాధ్యాయుల కృషి వల్ల ఫలితాలు మెరుగుపడి ఉండవచ్చని అభిప్రాయపడుతున్నారు.మరోవైపు, కొన్ని పరీక్షా కేంద్రాల్లో పర్యవేక్షణ లోపాలు చోటుచేసుకున్నాయన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. పబ్లిక్ పరీక్షల్లో విఫలమైన విద్యార్థులు సప్లిమెంటరీలో అధిక సంఖ్యలో ఉత్తీర్ణత సాధించడం ఈ అనుమానాలకు బలం చేకూరుస్తోందని పలువురు అభిప్రాయపడుతున్నారు.విద్యా ప్రమాణాలు నిజంగా మెరుగుపడుతున్నాయా? లేక కేవలం ఉత్తీర్ణత శాతాన్ని పెంచడానికే పరిమితమవుతున్నాయా? అనే అంశంపై సమగ్ర విచారణ జరపాల్సిన అవసరం ఉందని విద్యావేత్తలు పేర్కొంటున్నారు. తల్లిదండ్రులు కూడా విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా పరీక్షల నిర్వహణలో పూర్తి పారదర్శకత ఉండాలని, ఉత్తీర్ణత శాతంకన్నా నాణ్యమైన విద్యకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరుతున్నారు. "విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెరగడం ఆనందకరమే. అయితే అది విద్యా ప్రమాణాల పెరుగుదలకు నిదర్శనమా? లేక పరీక్షల నిర్వహణలో లోపాల ఫలితమా? అన్న ప్రశ్నకు సమాధానం దొరకాల్సి ఉంది" అని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## కౌలు రైతులు సమస్యలు పరిష్కారానికి చలో విజయవాడ

### అల్లూరు జిల్లా సిపిఐ పార్టీ కార్యదర్శి "పొట్టిక సత్యనారాయణ"




**కొయ్యూరు, పెన్ పవర్ జూన్ 21:** కూటమి ప్రభుత్వం రెండేళ్లు పూర్తయిన కౌలు రైతులకు, వ్యవసాయ రైతులుకు తీవ్ర అన్యాయం చేసిందని అల్లూరి జిల్లా భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ విమర్శించారు. ఆదివారం మండలంలో రామణాపల్లి గ్రామంలో మండల సిపిఐ పార్టీ సమితి సమావేశం మండల పార్టీ నాయకులు మాదల సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ మాట్లాడుతూ... గడచిన రెండేళ్లలో కూటమి ప్రభుత్వం రైతులకు కౌలు రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలో విఫలమైందని విమర్శించారు. పక్క రాష్ట్రమైన తెలంగాణలో ఆ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు కౌలు రైతులకు 2 లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేసిందని తెలియజేశారు. ఆంధ్రాలో కూడా రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ ప్రకటించాలని డిమాండ్ చేశారు. రైతు పక్షపాతి అని చెప్పుకునే కూటమి ప్రభుత్వం రైతులకు చేసిందేమీ లేదని దుయ్యబట్టారు. వీటన్నిటిపై త్వరలోనే సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో చలో విజయవాడ కార్యక్రమం నిర్వహించగల పెట్టామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఐ కార్యదర్శి ఉల్లి సూరిబాబు జిల్లా కార్యవర్గ సభ్యులు ఇరువాడ దేవుడు జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం సభ్యులు విప్పు నానాజీ గిరిజన సమైక్య మండల కార్యదర్శి పోట్టుకూరి దార మల్లేష్, మల్ల నాగరాజు ఉల్లి విజయ్ కుమార్, సుర్ల పెంటమ్మ, సుర్ల రత్నం, సత్తి పూర్ణ వెలుసూరి వలసయ్య భారత కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# గిడ్డి ఈశ్వరుని విమర్శించే స్థాయి నీదా...!

- గిరిజనేతరులతో కుమ్మక్కై భూములు అమ్మిన చరిత్ర మీది
- 1/70 యాక్ట్ కు తూట్లు పొడిచిన వ్యక్తులు
- మాజీ సర్పంచ్ నూకరత్నం తనయుడు శేఖర్ పై ద్వజం
- రత్నంపేట గ్రామస్తులు ఆగ్రహం



**కొయ్యూరు,పెన్ పవర్ జూన్ 21:** గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అండదండలతో గిరిజనేతరులకు అండగా నిలిచిన మాజీ సర్పంచ్ పాటి నూక రత్నం, తనయుడు పాటి శేఖర్ పాడేరు మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి ను విమర్శించే అర్హత లేదని రత్నంపేట గ్రామస్తులు మూకుమ్మడిగా ఖండించారు. కొయ్యూరు మండలం రత్నంపేట గ్రామంలో 2021-22 సంవత్సరంలో ఎల్ టి ఆర్ కేసులో ఉన్న సర్వే నెంబర్ 11/1 భూములను కాపాడేందుకు ఆదివాసి మండల అధ్యక్షుడు పాడి లోవరాజు అప్పటి పీసా కమిటీ అధ్యక్షులు గ్రామస్తులు ఎల్ టి ఆర్ కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. అప్పట్లో దానికి కొమ్ము కాసిన పాటి శేఖర్ ఎంపీ ఎమ్మెల్యేలు అండదండలు చూసుకొని గిరిజినేత్రలకు కొమ్ము కాసిన వ్యక్తి వన్ బై సెవెంటీ యాక్ట్ గురించి మాట్లాడే అర్హత ఆయనకు అర్హత లేదన్నారు. 1994లో అప్పటి టిడిపి ప్రభుత్వం నిరుపేదలకు గిరిజనులు నాలుగు ఎకరాల భూమిని అప్పగిస్తే అందులో ఒక ఎకరం ఇల్లు కట్టుకోవడానికి మిగిలిన మూడు ఎకరాల భూమిని పాటి నూకరత్నం, పాటి శేఖర్ గిరిజ నేతలతో కుమ్మక్కై ఒక్క సెంటు 70 వేల రూపాయలకు అమ్ముకోవడం జరిగిందన్నారు. ఇంతటి ఘనకీర్తి గల వ్యక్తులు నిస్వార్థ సేవలు అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరపై ఆరోపణలు చేయడం 1/70 ఆక్ట్ గురించి మాట్లాడే అర్హత వారికి లేదని గ్రామస్తులు ముక్తకంఠంతో ఖండించారు

## కేజీబీవీ పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహణ





### విద్యార్థులతో యోగాసనాలు

**గూడెంకొత్తవీధి,పెన్ పవర్,జూన్ 21:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెంకొత్తవీధిలోని కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ)లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం యోగా డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయురాళ్లు విద్యార్థినులతో వివిధ యోగాసనాలు చేయించి యోగా యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ప్రతిరోజూ యోగా చేయడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతాయని విద్యార్థినులకు అవగాహన కల్పించారు.అనంతరం విద్యార్థినులు ఉత్సాహంగా యోగాసనాలు ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. యోగా ఆరోగ్యవంతమైన జీవితానికి పునాది అని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు,టీచర్లు, సిబ్బంది మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఈ నెల 22 నుండి 27 వరకు రైతు సేవా కేంద్రాలలో రైతన్న మీ కోసం సదస్సులు.

**ఏ ఓ శివరామ ప్రసాద్ వెల్లడి.**



**కొయ్యూరు,పెన్ పవర్ జూన్ 20:** రైతుల సౌకర్యార్థం కూటమి ప్రభుత్వం అమలు చేసే రైతన్న మీ కోసం సదస్సులు ఈ నెల 22 నుంచి 27 తేదీ వరకు ముందుగా ప్రకటించిన ఆయా తేదీల్లో నిర్వహించనున్నట్టు మండల వ్యవసాయాధికారి శివరామ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు వివరాలు ఇలా ఉన్నాయి ఈ నెల 22 తేదీన నుంచి 27 వరకు మండల పరిధిలో ఉన్న 17 రైతు సేవా కేంద్రాలలో ఆయా ప్రాంతాల్లో ప్రజలు ఈ సదస్సు లో నిర్వహించే రైతన్న మీ కోసం కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన తెలిపారు. ప్రతి రైతు సేవా కేంద్రాలలో తెలిపిన విధంగా వ్యవసాయ సహాయ అధికారి లేక ఉద్యాన శాఖ అధికార్లు తెలిపిన సమాచారం ఆధారంగా విని తమ వ్యవసాయ పంటలకు ఎరువులకు వినియోగించుకోవాలని సూచించారు.ముందుగా ఆయా రైతు సేవా కేంద్రాలలో పనిచేసే ఏ ఏ ఓ లు ఏయే తేదీలలో ఈ రైతన్న మీ కోసం కార్యక్రమం నిర్వహించేది ప్రకటిస్తారని ఏ ఓ తెలిపారు. ఏపీఏఐఎంఎస్ విధానం ద్వారా యూరియా, డి ఏ పి ఎరువుల విక్రయం కొనసాగుతుందని తెలిపారు. రైతులు తమ ఆధార్ కార్డు ఆధారంగా స్థానిక పిఏసీఎస్ లేదా ఇతర రిటైల్ దుకాణాల ద్వారా ఎరువులు పొందవచ్చని తెలిపారు. ఆధార్ కార్డుకు అనుసంధానమైన మొబైల్ నెంబర్ కు ధృవీకరించనున్నట్టు ఏ ఓ శివరామ ప్రసాద్ ఈ ప్రకటనలో పేర్కొన్నారు. మండల పరిధిలో ఉన్న 17 రైతు సేవా కేంద్రాల వద్ద నిర్వహించే ఈ రైతన్న మీ కోసం కార్యక్రమంలో ప్రతి రైతు పాల్గొన్నాలని ఆయన కోరారు.

## అయోమయంలో గిరిజన భవన కార్మికులు.

- అల్లూరి జిల్లా గిరిజన సెంట్రింగ్ సంఘం మరియు భవన నిర్మాణ కార్మికుల ఆవేదన.



**హుకుంపేట పెన్ పవర్ జూన్ 21:** అల్లూరి సీతారామరాజు జిల్లా సెంట్రింగ్ మరియు భవన నిర్మాణ కార్మికులు పాడేరు, మరియు హుకుంపేట. రాజ్యాంగంలో 5వ షెడ్యూలు గిరిజన ప్రాంతంలో హక్కులు, చట్టాలు, జీవో, లు నాశనం అయిపోతుంది, ఉద్యోగ కూలీ రంగములో కూడా ఉపాధి కార్మికులు భవన నిర్మాణంలో కూడా ఆదివాసులు అన్యాయం జరుగుతుంది, గిరిజనుకి ఉపాధి లేకుండా గిరిజన నేతరులు లబ్ధి పొందుతున్నారు, రాబోయే రోజుల్లో ఉద్యోగలు లేకపోతే కనీసం సెంట్రింగ్, తాపీ, ఎలక్ట్రికల్, పంబ్లింగ్, వంటి పనులు కూడ దొరకని పరిస్థితి వస్తుంది, కాబట్టి గిరిజన కార్మికులు మేలుకోవాలని. లేదు అంటే వివిధ సంఘాల. వాళ్ళు ఉద్యమలు చేయవలసిన పరిస్థితి వస్తుంది, ఇప్పుడే ఆదివాసులు మేలుకోపోతే ఉపాధి కోసం మైదానం ప్రాంతంలో వేళవలసి వస్తుందిఅని, స్థానికులుకే ఉపాధి అవకాశలు ఉండాలని అధికారులుకి, నాయకులుకి, వివిధ గిరిజన సంఘలకు పిలుపునిచ్చి పెద్ద ఎత్తున ఉద్యమలు చేస్తాం అన్ని అల్లూరి జిల్లా సెంట్రింగ్ యూనియన్ ప్రెసిడెంట్ కొర్ర సంజీవరావు మరియు తాపీ మేస్త్రి యూనియన్ ప్రెసిడెంట్ వరబోయినీ, రాంబాబులు వాపోయారు అలాగే ఈ సమావేశంలో సెంట్రింగ్ మేస్త్రిలు,తాపీ మేస్త్రిలు,ఎలక్ట్రిషన్, ప్లంబర్ గిరిజన మేస్త్రి సంఘ సభ్యులు అందరు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## తలకు "హెల్మెట్ "ధరించడం మీ కుటుంబ భవిష్యత్తుకు "రక్షణ కవచం"

### మంప ఎస్ఐ" సిదరి శ్రీనివాస్"



**కొయ్యూరు, పెన్ పవర్ జూన్ 21:** వాహనదారులకు హెల్మెట్ తలకు మాత్రమే కాదని కుటుంబ భవిష్యత్తుకు రక్షణ కవచంగా ఉపయోగపడుతుందని మంప ఎస్సై సిదరి శ్రీనివాస్ పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలు నివారణ వాహనదారులు రక్షణ ధ్యేయంగా మంప పోలీసులు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా మంప ఎస్సై శ్రీనివాస్ మాట్లాడుతూ... వాహనదారులు ప్రయాణించేటప్పుడు శిరశాస్త్రం తప్పనిసరిగా ధరించాలని పిలుపునిచ్చారు. కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉండే వ్యక్తులు వాహనాలపై ప్రయాణించే వారు తమ ఇళ్లకు సక్రమంగా చేరుకోవాలని కుటుంబ సభ్యులు ఎదురు చూస్తుంటారని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు తలకు తగిలే చిన్న గాయం కూడా ప్రాణాతకంగా మారుతుందని దీంతో కుటుంబ సభ్యులు రోడ్డున పడే ప్రమాదం ఉందని గుర్తు చేశారు. శిరశాస్త్రం ధరించడంతో మిమ్మల్ని మీరు కాపాడుకోవడమే కాకుండా కుటుంబ సభ్యుల భవిష్యత్తును సురక్షితం చేయడమేనని తెలిపారు. ముఖ్యంగా ఐఎస్ఐ ముద్రగలిగిన శిరశాస్త్రాల ధరించాలని నాణ్యతలేని వాటిని ఉపయోగిస్తే ఆశించిన రక్షణ ఇవ్వలేదని తెలిపారు. శిరశాస్త్రం ధరించినప్పుడు తప్పనిసరిగా బెల్టు కూడా పెట్టుకోవాలని సూచించారు. ఇకపై మంప పోలీస్ స్టేషన్ పరిధిలో హెల్మెట్ లేకుండా ప్రయాణాలు కొనసాగించే వారిపై కఠిన చర్యలు ఉంటాయని అలాగే భారీ జరీనామాలతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ కూడా రద్దు చేసేందుకు సిఫార్సు చేస్తామని హెచ్చరించారు ట్రాఫిక్ రూల్స్ పాటించడం పోలీసుల కోసం కాదని వాహనదారుల ప్రాణాల కోసం అని తెలిపారు బైకు స్టార్ట్ చేసే ముందే హెల్మెట్ పెట్టుకోవడం చేసుకొని బాధ్యతాయుతమైన పౌరులుగా మారి ప్రమాదరహిత సమాజానికి సహకరించాలని ఎస్సై శ్రీనివాస్ వాహనదారులను కోరారు.

